# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 19-12-2023

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-12-19 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2023-12-20 | 2023-12-21 | 2023-12-22 | 2023-12-23 | 2023-12-24 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 1.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 27.2 | 27.0 | 27.3 | 26.9 | 27.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.0 | 20.4 | 20.8 | 20.5 | 20.1 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 85 | 84 | 88 | 89 | 85 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 75 | 70 | 68 | 65 | 63 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7 | 6 | 8 | 5 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 60 | 70 | 70 | 60 | 60 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 3 | 4 | 4 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 26-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

నేలలో అధిక తేమ ఉండి డిసెంబరు మొదటి పక్షంలో వేరుశనగ విత్తని రైతులు డిసెంబరు రెండో పక్షంలో కూడా విత్తుకొనవచ్చును.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ఆకు మచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా హెక్సాకోనజోల్ 2 మి. లీ., ప్రోపికోనజోల్ 1 మి. లీ., టేబుకోనజోల్ 1 మి. లీ/లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో ఆకుముడత ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేదా) అసిఫేట్ 1.5 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గి మంచుతో కూడిన చల్లని వాతావరణం వున్న ప్రాంతాలలో వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ట్రైసైక్లాజోల్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| మినుము | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము పంటలో చిత్త పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. /లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము పంటలో కొరినోస్పోర ఆకు మచ్చ తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా హెక్సాకొనజోల్ 2 మి.లీ. (లేక) ప్రొపికొనజోల్ 1 మి.లీ. /లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| నువ్వులు | • ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17, శ్వేత, గౌరి, మాధురి వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./ కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • మామిడిలో పూత మొదలయ్యే అవకాశం ఉన్నందున పొటాషియం నైట్రేట్ 10 గ్రా. మరియు ఫార్ములా-4, 5 గ్రా. /లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |